మహారాష్ట్ర రాజ్య మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత శిక్షణ మండలి, పుణె

# కృత్య పుస్తకము

## 10 వ తరగతి

## తెలుగు సంయుక్త భాష



# 1. కృత్యపత్రిక – వివరణ

'కృత్యం' అనగా క్రియ, ప్రక్రియ మానసిక ప్రక్రియ మున్నగు అర్థములు గలవు 'ఆంగ్లంలో' కృత్యాన్ని 'Activity' అంటారు. "An activity means an educational procedure designed to stimulate learning by first hand experience."

'కృత్యం' అనునది నైపుణ్యాలతో కూడినది. ప్రస్తుతమున్న ప్రశ్నపత్రికను 'కృత్యపత్రిక' అంటారు. ఇందులోవున్న ప్రశ్నలను 'కృత్యాలు' అంటారు. ఈ కృత్యాల ద్వారా విద్యార్థి నాల్గు రకాల నైపుణ్యాలను (వినడం, చదవటం, రాయడం, మట్లాడడం) పెంపొందించుకొనును. నైపుణ్యం అనునది మానసిక ప్రక్రియ, శారీరక ప్రక్రియ కాదు.

కృత్యాలు నిజజీవితానికి సంబంధించినవై యుండును. ఇందులో విద్యార్థి సొంత అభిప్రాయానికి ప్రాముఖ్యత నివ్వబడినది. కృత్యపత్రిక చాలా ఆకర్షణీయంగా నుండుట వలన విద్యార్థి దానిని చూచుటతోడనే ఆహ్లాదాన్ని, ఆనందాను భూతిని పొంది, తక్కువ శ్రమకు లోనగును.

కృత్యాల ద్వారా విద్యార్థిలో నైపుణ్యాభివృద్ధి, ఆత్మస్థైర్యము, నిర్ణయాధికారము పెరుగును, అంతేగాక పఠన కౌశల్యం, ఆలోచనా శక్తి పెరుగును.

కృత్యాలను నేర్చుకొనుట వలన విద్యార్థి జవాబులును కంఠస్థం చేయనవసరం లేదు. కృత్యపత్రిక యందు ఎందుకు, ఏమి, ఎట్లు, ఎవరికి, ఎక్కడ, మొదలగు ప్రశ్నరూపములు తక్కువగా నుండుట వలన విద్యార్థికి పరీక్షా భయము తొలగిపోవును, తప్పిపోతానన్న భయము, 0 మార్కులు వస్తాయన్న సందేహం తొలగిపోవును:

# 2. కృత్యపత్రికలో వచ్చిన మార్పులు

1) ప్రశ్నార్థక పద్ధతికి స్వస్తి.
2) వివిధ రకాల కృత్యాలు నేర్చుకొనడం.
3) నిజ జీవితానికి దగ్గరగా లేఖన సామర్థ్యం.
4) కృత్యపత్రికను ఆకర్షణీయ పద్ధతిలో అందించండం.
5) విద్యార్థి నేర్చుకోవడానికి, ఉపాధ్యాయుడు పరీక్షించడానికి మధ్యగల వ్యత్యాసాన్ని తగ్గించడం.
6) పఠన, లేఖన నైపుణ్యాల మీద ఎక్కువ దృష్టి పెట్టడం.

# 3. వివిధ రకాల కృత్యాలు

- ఎవరు ఎవరితో పలికిరి.
- కుండలీకరణంలో పదాలను ఇచ్చి ఖాళీలను పూరించుట.
- జతపరచుట
- తప్పు/ఒప్పులు గుర్తించి రాయుట
- వాక్యాల అమరిక
- భాషాభాగములు గుర్తించుట, సొంతవాక్యాలు, సమానార్థకములు, వ్యతిరేకార్థకములు, ప్రత్యయములకు విభక్తులు రాయడం, వాచకములను, కాలములను గుర్తించుట.
- ఖాళీలు పూరించుట
- సరైన సమాధానాన్ని గుర్తించుట.
- స్వీయస్పందన/స్వీయవ్యక్తీకరణ.
- అల్లిక ఆధారంగా అంశములను వివరించుట మొదలగు రూపములు.

# 4. ప్రశ్నపత్రికను మార్పు చేయవలసిన ఆవశ్యకత

ప్రస్తుతమున్న ప్రశ్నపత్రిక స్థానంలో 'కృత్యపత్రిక' రావడం జరుగుతున్నది.

1) ఈ పద్ధతి ద్వారా విద్యార్థి తన ఆలోచనలను స్వేచ్ఛగా ప్రకటించవచ్చును.
2) విద్యార్థి నాల్గు రకాల నైపుణ్యాలను పెంపొందించుకొనును.
3) ఈ కృత్యాలను అభ్యసించుట వలన శబ్దసంపద పెరుగును.
4) కృత్యపత్రిక అందమైన బొమ్మలు, పట్టికలు, అల్లికలు మొదలగు వాటితో కూడి యుండుట వలన, ఇది చాలా ఆకర్షణీయంగా నుండి విద్యార్థికి ఆహ్లాదాన్ని, ఆనందానుభూతిని కల్గించును.
5) ప్రశ్నలు విద్యార్థికి భయాన్ని కల్గిస్తాయి.
6) ఏమిటి, ఎప్పుడు, ఎలా, ఎందుకు, ఎక్కడ, ఎవరు అనుప్రశ్నార్థక పద్ధతికి తక్కువ పరిధి.
7) మూల్యమాపనం స్థానంలో నిర్మాణాత్మక పద్ధతి.
8) ఉత్తీర్ణులు కావడం/కాకపోవడం మొదలగు పరిస్థితులు/కారణాలు చీకాకు పరుస్తాయి.
9) విద్యార్థులను తెలియని విషయాలు తెలుసుకోవడానికి ప్రోత్సహించుట.
10) పరీక్షలు అనేవి ఉత్సాహంగా పాల్గొనేలా ఉండాలి.
11) నిజజీవితానికి దగ్గరగా పరీక్ష.
12) అధిక ప్రమాణంలో వున్న ఆలోచనా నైపుణ్యాలు.
13) సహజత్వానికి దగ్గరగా పరీక్షలు.
14) '0' మార్కుల గురించి భయాన్ని తొలగించవచ్చు.
15) ఒకరితో ఒకరు చర్చించుకొనే పద్ధతి.
16) పాఠ్యభాగపరిచ్ఛేదాల మీద పరీక్ష.
17) విద్యార్థి కేంద్రబిందువు.
18) పరీక్షలు పరీక్షించడం కోసం కాదు.
19) అనియత పరీక్ష (Informal testing)
20) నేర్చుకోవడం, పరీక్షించడం అన్నవి సులభంగా, శ్రమ లేకుండా వుండడం.

# 5. సందేహాలను తొలగించుట

1) పాఠ్యపుస్తకం/హస్తపుస్తకంలో నున్న కృత్యాలు కాకుండా, వివిధ వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, పిల్లల సాహిత్యానికి సంబంధించిన పుస్తకములు చదివి అందులో పిల్లల కృత్యాలకు ఉపయోగపడే ఉదాహరణలు గ్రహించి విద్యార్థి సందేహాలను వివిధ రకాల కృత్యాల ద్వారా తొలగించవచ్చును.
2) కృత్యపత్రికలో సందేహాలు వస్తే వాటిని వేర్వేరు రకాల నైపుణ్యాల ద్వారా వివిధ రకాల కృత్యాలతో తొలగించవచ్చును.
3) వివిధ రకాల అల్లికలు (Webs), స్వీయస్పందనలు మొదలగు కృత్యాల ద్వారా కూడా విద్యార్థి సందేహాలను తొలగించవచ్చును.
4) మరికొన్ని సందేహాలను లేఖన నైపుణ్యాల ద్వారా కూడా తొలగించవచ్చును.

# 6. మార్పు అనంతరం బోధన విధానం

పూర్వం ఉన్న ప్రశ్నపత్రిక స్థానంలో ఇప్పుడు 'కృత్యపత్రిక' వచ్చినది. అందువలన ఉపాధ్యాయులు వివిధ రకాల కృత్యాలను విద్యార్థులకు నేర్పి, అభ్యాసం చేయించవలసి వుంటుంది.

ఇందులో విద్యార్థి కేంద్రబిందువు. అందువలన ఉపాధ్యాయులు కేవలం సూచనలిచ్చిన వాటి సహాయంతో విద్యార్థి కృత్యపత్రికను పరిష్కరించుకొనును. ఉపాధ్యాయులు ఇందులో విద్యార్థికి పఠనాశక్తిని పెంపొందించవలయును. దానిలో వచ్చిన కృత్యాలను విద్యార్థి తన ఆలోచనాశక్తిచే సాధించుటకు ప్రయత్నించును. కృత్యాలను ఉపాధ్యాయులు గద్యపద్యములందు, లేఖననైపుణ్యంనందు అభ్యాసము చేయించవలసి యుండును.

మొదట ఉపాధ్యాయులు ఏదైనా ఒక గద్యభాగాన్ని గ్రహించి, దానిని చదివి వినిపించవలెను. ప్రతి పరిచ్ఛేదమునకున్న స్వతంత్రప్రతిపత్తిని, ప్రాముఖ్యతను తెలియచేయవలెను. పిదప వివిధ రకాల కృత్యాలనిచ్చి, విద్యార్థులను జవాబులును తయారుచేయమని అడగవలెను. విద్యార్థులు తమ ఆలోచనాశక్తి నుపయోగించి, తొందరగా ఆకృత్యాలను సాధించుటకు ప్రయత్నించుదురు. ఇలాంటి పరిచ్ఛేదములను మరికొన్నిటిని ఇచ్చి, వాటి క్రింద కృత్యాలనిస్తే విద్యార్థులు వాటిని కూడా సాధించుటకు ప్రయత్నించుదురు. ఇలాంటి కృత్యాలన్నింటిని విద్యార్థి తన పఠనాశక్తిచే సాధించుట వలన ఈ పద్ధతి విద్యార్థికి చాలా సులభంగా, ఉత్సాహంగానుండి, ఆహ్లాదాన్ని కల్గించును. ఉపాధ్యాయులు కేవలం సలహాలు, సూచనలద్వారా విద్యార్థిని ఈ పద్ధతి ద్వారా తర్ఫీదు చేయవలెను.

# 7. నమూనా కృత్యాలు (Specimen Activities)

## గద్యభాగం (Prose)

### 1. అనకు కనకు వినకు

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యములను సరైన కాలక్రమంలో అమర్చి రాయండి: (2)

(1) అసలీ బొమ్మను చూశావా?

(2) ఎందుకు నవ్వుతున్నావు?

(3) బాపు వెనక్కు తిరిగి చూచారు.

(4) కోతులు కావు అవి నాగురువులు.

గద్యము : పుటసంఖ్య 6, 2వ పేరా మహదేవ్ దేశాయ్ లోపలికి వచ్చాడు నుండి 6వ పేరా ప్రశ్నించాడు దేశాయ్" వరకు.

(ఇ) కింది వాక్యాలు ఏకాలమునకు చెందినవో రాయండి: (2)

(1) బాపు వెనక్కు తిరిగి చూచారు. ☐

(2) మహదేవ్ దేశాయ్ లోపలికి వస్తున్నారు. ☐

(ఉ) స్వీయస్పందన: (2)

దేశాయ్ గాంధీని చూచినవ్వటానికి కారణం – మీ సొంత మాటల్లో రాయండి:

## 2. అక్బర్ బీర్బల్ కథలు

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) అక్బరుకు సాహిత్యమన్నా, హాస్యప్రసంగాలన్నా ఇష్టంవుండేది కాదు. ( )

(2) ఆకాశం నిండా నక్షత్రాలు మెరుస్తూ కనిపించాయి. ( )

(3) అక్బరుకు తీరిక దొరికినప్పుడల్లా పండితులతో కాలం వెళ్ళబుచ్చేవాడు. ( )

(4) తన ప్రశ్నకు జవాబు ఇవ్వటానికి అక్బర్ వారం రోజులు గడువు ఇచ్చాడు. ( )

గద్యము : పుటసంఖ్య 14, మొదటి, రెండు పేరాలు అనగా ''అక్బర్ చక్రవర్తికి నుండి ..... అని ప్రకటించాడు'' – వరకు.

(ఇ) కింది 'క' వర్గములోని పదాలను 'చ' వర్గము నందలి అర్థములతో జతపరచండి. (2)

| 'క' వర్గము | | 'చ' వర్గము |
|---|---|---|
| (1) కాలం వెళ్ళబుచ్చుట | ( ) | (అ) తిరుగుచుండుట |
| (2) విహరించుట | ( ) | (ఆ) అలవాటు |
| (3) హాస్యం | ( ) | (ఇ) కాలం గడుపుట |
| (4) గడువు | ( ) | (ఈ) నవ్వు |
| | | (ఉ) వ్యవధి |

(ఉ) స్వీయవ్యక్తీకరణ: (2)

అక్బర్ చక్రవర్తి సభలో ప్రకటించిన విషయాన్ని మీ సొంతమాటల్లో రాయండి:

## 3. మదర్‌థెరీసా

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) పాఠశాలకు పక్కనే మోతీఝీల్ అనే పేరున్న భవనం ఉంది. ( )

(2) అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలెన్నో ఉన్నాయి. ( )

(3) ఉపాధ్యాయవృత్తి చేస్తూనే సంఘసేవ చేయాలనుకున్నది. ( )

(4) 'నిర్మల్ హృదయ్' అనే శరణాలయం స్థాపించింది. ( )

గద్యము : పుటసంఖ్య 20 మొదటి, రెండు పేరాలు. అనగా ''కలకత్తాలో నుండి తీర్చిదిద్దబడుతారు'' – వరకు.

(ఇ) కింది పదాలను మీ సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి. (2)

(1) అండదండలు = ______________________

(2) శరణాలయం = ______________________

(ఉ) స్వీయస్పందన: (2)

మదర్‌థెరీసా చేసిన సాంఘికసేవను గురించి మీ సొంత మాటల్లో రాయండి.

## 4. ట్రింగ్ – ట్రింగ్

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరియైన పదములతో పూరించి రాయండి: (2)

(1) మీతోపాటే తిరుగుతుంటాను కనుక నన్ను ______________ లేదా ______________ అని కూడా అంటారు.

(2) తీగలు లేకుండా ______________ నుండి ______________ టెలిఫోన్ టెలిగ్రాఫ్ కంపెనీ వారితో ఆయన మాట్లాడాడు.

గద్యము : పుట సంఖ్య 38, 2వ పేరా నుండి 39వ పుట 8వ లైను వరకు అనగా ''భూగర్భవైర్లతో నుండి ........ ఉపయోగించుకోవచ్చు'' వరకు.

(ఇ) కింది పదాలకు వాచకములను రాయండి: (2)

(1) ఆయన = [ ] (2) ఇటుక = [ ]

(ఉ) స్వీయవ్యక్తీకరణ : (2)

చరవాణి ఉపయోగాలను మీ సొంతమాటలల్లో రాయండి.

## 5. ఆటలు – ప్రాముఖ్యత

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను కుండలీకరణంలోని సరియైన సమాధానాన్ని ఎంచుకొని రాయండి. (2)

(1) ఇంట్లో లేదా పాఠశాలలో ఆడే ఆటలను ______________ అంటారు.

(2) మైదానంలో ఆడే ఆటలను ______________ అంటారు.

(3) అంతరాష్ట్రీయ ఆటలంటే ______________

(4) వివిధ దేశాల మధ్య జరిగే క్రీడలను ______________ అంటారు.

( అంతర్జాతీయ, ఇండోర్‌గేమ్స్, వివిధ రాష్ట్రాల మధ్య జరిగేవి, ఔట్‌డోర్‌గేమ్స్, జాతీయ క్రీడలు)

గద్యము : పుటసంఖ్య 47, 1, 2, 3 పేరాలు అనగా ''ఆరోగ్యమే మహాభాగ్యము నుండి ....... క్రీడలు అంటారు'' ..... వరకు.

| | | |
|---|---|---|
| (ఇ) | గద్యభాగం చదివి కింది పదాలకు వ్యతిరేకార్థకములను గుర్తించి రాయండి: | (2) |
| | (1) అనారోగ్యము x ________ (2) విచారము x ________ | |
| | (3) పిల్లలు x ________ (4) బయట x ________ | |

| | | |
|---|---|---|
| (ఉ) | స్వీయస్పందన : | (2) |
| | ''ఆటల వలన ఆరోగ్యం లభిస్తుంది'' – సమర్థించండి. | |

## 6. ఆరోగ్యం – పరిశుభ్రత

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాలను జతపరచండి. (2)

| 'క' వర్గము | | 'చ' వర్గము |
|---|---|---|
| (1) పశువుల పాకను | ( ) | (అ) పెద్ద పెద్ద కిటకీలు పెట్టించాడు. |
| (2) కాలువలు త్రవ్వించి వాటిపై | ( ) | (ఆ) ఆరోగ్యవంతులయ్యారు. |
| (3) గాలి, వెలుతురు వచ్చేందుకు | ( ) | (ఇ) దూరంగా వేయించాడు. |
| (4) సుబ్బయ్య ఇంట్లోని వారంతా | ( ) | (ఈ) ఫినైలుచల్లే ఏర్పాటు చేశాడు. |

గద్యము : పుటసంఖ్య 52లోని 3వ పేరా ''సుబ్బయ్య కుటుంబ సభ్యుల నుండి 53వ పుటలోని ఆవశ్యకతను గుర్తించారు'' – వరకు

| | | |
|---|---|---|
| (ఇ) | కింది పదాలు ఏ వాచకములకు చెందినవో రాయండి: | (2) |
| | (1) సుబ్బయ్య = [ ] (2) ఇల్లు = [ ] | |

| | | |
|---|---|---|
| (ఉ) | స్వీయవ్యక్తీకరణ: | (2) |
| | పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను మీ సొంతమాటల్లో రాయండి: | |

## 7. స్ఫూర్తి

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది అల్లికను పూర్తి చేయండి: (2)



గద్యము : పుట సంఖ్య 61 చివరి పేరా "ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు నుండి 62వ పుట 13.5 లక్షల అమెరికన్ డాలర్లు" వరకు.

(ఇ) కింది పదాలను మీ సొంతవాక్యాల్లో ఉపయోగించి రాయండి: (2)

(1) అన్వేషించు = ____________________

(2) పరిశీలించు = ____________________

(ఉ) స్వీయస్పందన: (2)

ప్రతి విషయాన్ని పరిశీలించే తత్వం కలిగి వుండటం మంచిదా? కాదా? మీ అభిప్రాయాన్ని తెలియజేయండి.

## 8. ఉగాది

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాలను సరియైన పదములతో జతపరచండి: (2)

| 'క' వర్గము | | 'చ' వర్గము |
|---|---|---|
| (1) దేవాలయములలో | (__________) | (అ) మంచిచెడుల కలయిక |
| (2) బంధు మిత్రులతో కలసి | (__________) | (ఆ) పచ్చడిని చేసి కొంటారు. |
| (3) ఉగాదినాడు వేపఆకుల | (__________) | (ఇ) పంచాంగ శ్రవణం చేస్తారు. |
| (4) మానవ జీవితం | (__________) | (ఈ) పిండివంటలతో భుజిస్తారు. |

గద్యము : పుట సంఖ్య 70 "మానవ జీవితం నుండి ...... పుట సంఖ్య 71లో మహారాష్ట్రుల నమ్మకము" – వరకు.

(ఇ) గద్యభాగం చదివి కింది పదాలకు సమానార్థకములను రాయండి: (2)

(1) గుర్తు = ☐ (2) ఆపుట = ☐

(3) వినుట = ☐ (2) పంచదార బిళ్ళలు = ☐

(ఉ) స్వీయస్పందన : (2)

పండుగలను జరుపుకోవటం ఎంత వరకు అవసరమో మీ అభిప్రాయాన్ని తెలియజేయండి.

# నమూనా కృత్యాలు (Specimen Activities)

## పద్యభాగం (Poetry)

### 1. దేశమును ప్రేమించుమన్నా

Q.2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరియైన పదములతో పూరించండి: (2)

(1) వట్టి ______________ కట్టిపెట్టు.

(అ) మాటలు (ఆ) మూటలు (ఇ) బాటలు

(2) చెట్టపట్టాల్ పట్టుకొని ______________ నడువవలెనోయ్.

(అ) అన్నదమ్ములు (ఆ) భావిపౌరులు (ఇ) దేశస్థులంతా

(3) ______________ అన్నది పెంచుమన్నా.

(అ) మంచి (ఆ) ప్రేమ (ఇ) శాంతి

(4) తిండి కలిగితే ______________ కలదోయ్

(అ) ఆరోగ్యము (ఆ) కండ (ఇ) బలము

పద్యాలు : పుటసంఖ్య 1లోని మొదటి మూడు పద్యాలు.

(ఇ) కింది పదాలకు వ్యతిరేకార్థకములు రాయండి: (1)

(1) మంచి x ______ (2) మేలు x ______

(ఉ) స్వీయస్పందన: (2)

దేశస్థులంతా మెలగవలసిన రీతిపై కవి భావన రాయండి.

### 2. నీరు – మీరు

Q.2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) నీటి కరువు నివారించలేము. ( )

(2) ప్రవాహాలు పరుగుతీస్తాయి. ( )

(3) పచ్చగా పైరు పెరిగితే పంట అధికంగా వస్తుంది. ( )

(4) కరువులకే కరువు వస్తే సంతోషం కలుగదు. ( )

పద్యాలు : పుటసంఖ్య 34 లోని చివరి రెండు పద్యాలు.

(ఇ) పద్యములను చదివి కింది పదాలకు వ్యతిరేకార్థకాలు గుర్తించి రాయండి: (1)

(1) మెలకువ x ☐ (2) దుఃఖము x ☐

(ఉ) స్వీయవ్యక్తీకరణ: (2)

పంటలు మెండుగ పండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలు రాయండి.

## 3. శతక పద్యాలు

Q.2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి: (2)

(1) చెడ్డపేరు పొంద ________________ మెందుకు.

(2) ఆశలేని వాడు ________________ లో లేడయ్య.

(3) చెట్లు నరుకవచ్చు ________________ లోన.

(4) పత్రి కొక్కటున్న ________________ కోటి.

పద్యాలు : పుట సంఖ్య 57లోని మొదటి మూడు పద్యాలు.

(ఇ) కింది పదాలకు సమానార్థకములు రాయండి: (1)

(1) చిరకాలము = ☐ (2) అవని = ☐

(ఉ) స్వీయస్పందన: (2)

''అత్యాశవల్ల దుఃఖమే కలుగుతుంది'' మీ అభిప్రాయాన్ని రాయండి.

## 4. ఐకమత్యమే మహాబలం

Q.2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరైన పదములతో పూరించండి: (2)

(1) చెలిమి వీడిన కలుగు ________________

(2) ________________ నింపుచు హాయిగా గడుపసాగె.

(3) నేనే ________________ బారదోలితి నేనటంచు.

(4) మేయ ________________ వేరుగా మేతలవియు.

పద్యాలు : పుట సంఖ్య 79లోని చివరి మూడు పద్యాలు ''కాలమొకరీతి'' నుండి ................. కలుగు చేటు'' వరకు.

(ఇ) కింది పదాలను మీ సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి: (1)

(1) పారదోలుట = ________________________________________

(2) కలహించుట = ________________________________________

(ఉ) స్వీయవ్యక్తీకరణ : (2)

పులి ఎడ్లను చంపిన విధం మీ సొంతమాటల్లో రాయండి.

## వ్యాకరణం

Q. 3 (అ) కింది వాక్యాలలో సామాన్య/సంయుక్త వాక్యములను గుర్తించి రాయండి. (2)

(1) బీర్బల్ సభలో ప్రవేశించాడు. సామాన్య వాక్యము

(2) అవార్డుకు పాఠశాల నుండి ఒక అమ్మాయి, ఒక అబ్బాయి దరఖాస్తు పెట్టుకోవాలి. సంయుక్త వాక్యము

(3) మీరు చక్కని పాటలు వినవచ్చును. ______

(4) ఆటల వలన ఆరోగ్యం లభిస్తుంది. ______

(5) ఇంట్లో తగినంత గాలి, వెలుతురు రావట్లేదు. ______

(6) మదర్‌థెరీసాకు చిన్నతనంనుండే సద్బుద్ధి, దయాగుణం అలవడ్డాయి. ______

(7) మీరు మట్టిలోనుంచి మాణిక్యాలు తీయగలరు. అందుకనే మీరు మహాత్ములు ______

(8) దేవాలయాల్లో పంచాంగ శ్రవణము చేస్తారు. ______

(ఇ) కింది గుర్తింపబడిన ప్రత్యయములు ఏ విభక్తులకు చెందినవో రాయండి. (2)

(1) ఆయన మనస్సులో ఒక చిలిపి ఆలోచన కలిగింది.

లో = షష్ఠీవిభక్తి

(2) భటుడు మూటను మోసుకొచ్చాడు.

ను = ద్వితీయా విభక్తి

(3) ఆటల వలన ఆరోగ్యం లభిస్తుంది.

వలన = ______

(4) అంతర్జాతీయ క్రీడలకు గ్రీకు దేశస్థులు ప్రాధాన్యత నిచ్చారు.

కు = ______

(5) గమన సూత్రాల గురించి మీరు వివరంగా చదువుకుంటున్నారు.

గురించి = ______

(6) నోటితో లెక్కించుట సాధ్యం కాలేదు.

తో = ______

(7) మీ జ్ఞానాభివృద్ధి కొఱకు కావలసిన అర్థాలను తెలిపే నిఘంటువుగా ఉపయోగపడుతాను.

కొఱకు = ______

(8) బీర్బల్ యొక్క తెలివికి అక్బర్ ఎంతో సంతోషించాడు.

యొక్క = ______

(ఉ) కింది గుర్తించబడిన పదములు ఏభాషాభాగములకు చెందినవో రాయండి: (2)

(1) కోతులు కాదు అవి నాగురువులు.

అవి = | సర్వనామము |

(2) అసలీ బొమ్మను చూశావా?

చూశావా = | క్రియ |

(3) గాంధీజీ ఒక్కరే చిరుచాప మీద కూర్చొని ఉన్నారు.

గాంధీజీ = ________ చిరు = ________

(4) అందరూ సభకు హాజరయ్యారు

హాజరయ్యారు = ________

(5) అతని జాడ తెలియలేదు

అతని = ________

(6) ఆమె ఉపాధ్యాయ వృత్తిని వదలివేసింది

ఆమె = ________ వదలివేసింది = ________

(7) హమ్మయ్య నన్ను గుర్తించారే.

హమ్మయ్య = ________ నన్ను = ________

(8) కాయ చెట్టు మీద నుండి భూమిమీద పడింది.

కాయ = ________ పడింది = ________

## లేఖన నైపుణ్యాలు

**Q. 4 లేఖారచన:**

- మన మనోభావాలను వ్యక్తం చేయడానికి లేఖలు మంచి సాధనాలు.
- లేఖలు రెండు రకాలు: (1) అనధికార లేఖలు, (2) అధికార లేఖలు

అయితే ఏరకమైన లేఖ రాయడానికైనా కొన్ని సూచనలు పాటించాలి.

**అనధికార లేఖలు రాయడానికి పాటించాల్సిన సూచనలు:**

(1) పేజి కుడివైపుపై భాగంలో మీ చిరునామా 4, 5 వరుసల్లో రాయాలి. ఆఖరి వరుసలో తేది ఉండాలి.

(2) ఉత్తరం రాస్తున్న వారిని సంబోధించాలి. ఉదా: పూజ్యులైన నాన్నగారికి, ప్రియమైన స్నేహితునికి.

(3) మొదటి పరిచ్ఛేదం (పేరా)లో వారి క్షేమసమాచారాలు అడిగి, మన క్షేమసమాచారాలు తెలియజేయాలి.

(4) రెండవ పరిచ్ఛేదంలో అడిగిన అంశం గురించి విషయ వివరణ రాయాలి.

(5) చివరి పరిచ్ఛేదంలో ముగింపురాయాలి.

(6) ఆతర్వాత కుడిచేతివైపు క్రింద లేఖరాసిన వారిపేరు రాయాలి. ఉదా: ఇట్లు, మీ కుమారుడు, పేరు. ఇలా మూడువరుసలుగా రాయాలి.

(7) ఎడమచేతివైపు మీరు ఎవరికి లేఖ రాస్తున్నారో వారి చిరునామా రాయాలి. మొదటి వరుసలో ఎవరికి రాస్తున్నామో వారి పేరు రాయాలి.

**అనధికార నమూనా లేఖ**

________________,

________________,

________________,

________________,

తేది : __________.

________________,

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

          ______________________________________

______________________________________________

________________,

________________,

________________.

చిరునామా :

________________,

________________,

________________,

________________.

## అనధికార మాదిరి లేఖ – 1

Q.4(అ) మీ ప్రాంతంలో చెట్లు నరికివేస్తున్నారు. చెట్లు ఆవశ్యకత గురించి కింది అంశాల ఆధారంగా మీ అక్కకు లేఖ రాయండి. (4)

అంశాలు:

- నీ చిరునామా,
- సంబోధన
- క్షేమ సమాచారాలు
- లేఖలో అడిగిన విషయం
- ఆఖరి పేరా
- ముగింపు
- సోదరి చిరునామా

అంకిత,<br>ఇంటి నెం. 114/35,<br>బి.డి.డి. చాల్,<br>వర్లి, ముబయి,<br>తేది : 20/6/2016.

ప్రియమైన అక్కకు,

ఇక్కడ మేమంతాక్షేమం మీరంతా అక్కడ క్షేమమని తలుస్తాను. హాస్టలులో ఎలావుంది? బాగా చదువుతున్నావా?

మన బిల్డింగ్ ప్రక్కన పెద్ద అపార్ట్‌మెంట్ కట్టడానికి అక్కడవున్న చెట్లు అన్నీ నరికి వేస్తున్నారు. చెట్లుమనకెంతో అవసరం అని పాఠశాలలో చదువుకున్నాం. చెట్లు జీవులకి కావలసిన ప్రాణవాయువుని అందిస్తాయని, చెట్లు ఎక్కువగా ఉంటే మేఘాలను ఆకర్షించడం వలన 'తరువులు వానకి గురువులు అని', 'చెట్లు ప్రగతికి మెట్లు అని' 'వృక్షాలను మనం రక్షిస్తే, అవి మనల్ని రక్షిస్తాయని' కూడా చెప్పారు. ఈ విషయం గురించి నేను మేయర్‌కి ఒక విజ్ఞాపన పత్రం రాద్దామని అనుకుంటున్నాను.

నీవు ఎప్పుడు వస్తావు? నీరాక కోసం ఇంట్లో మేమంతా ఎదురుచుస్తున్నాం.

ఇట్లు,<br>నీ చెల్లెలు,<br>అంకిత.

చిరునామా<br>అర్పిత,<br>బాలభారతి విద్యాలయం,<br>అంబేడ్కర్ రోడ్డు,<br>కూకట్‌పల్లి,<br>హైదరాబాద్.

**అభ్యాసాలు:**

(1) నీవు నీ స్నేహితుని వద్ద నుండి తీసుకొచ్చిన పుస్తకంలో కొన్ని పేజీలు నీతమ్ముడు చింపేసాడు. అందుకని క్షమాపణ కోరుతు స్నేహితునికి లేఖ రాయండి. (అంశాల ఆధారంగా) (4)

అంశాలు:

- నీ చిరునామా,
- సంబోధన
- క్షేమ సమాచారాలు
- లేఖలో అడిగిన విషయం
- ఆఖరి పేరా
- ముగింపు
- స్నేహితుడి చిరునామా.

(2) నీకు నచ్చిన ఆట గురించి కింది అంశాలు ఆధారంగా సోదరికి లేఖ రాయండి: (4)

అంశాలు:

- నీ చిరునామా,
- సంబోధన
- క్షేమ సమాచారాలు
- లేఖలో అడిగిన విషయం
- ఆఖరి పేరా
- ముగింపు
- సోదరి చిరునామా.

## అనువాదము (Translation)

Q. 4 (ఇ)

(1) మాదిరి అనువాదము:

కింది వాక్యాలను తెలుగునకు అనువదించండి: (4)

(1) Drink atleast ten to twelve glasses of water everyday

(2) Include lots of green salad and raw vegetables in your meals

(3) Eat a variety of fruits.

(4) Avoid spicy and oily foods.

అనువాదం:

(1) ప్రతి రోజు కనీసం పది నుండి పన్నెండు గ్లాసుల నీళ్ళు తాగాలి.

(2) భోజనంలోనికి ఆకుకూరలు, పచ్చికూరగాయలు ఉండేలా చూసుకోవాలి.

(3) వివిధరకాల పండ్లు తినాలి.

(4) మసాలాలు మరియు నూనెలో వేయించిన పదార్థాలను తినరాదు.

| |
|---|
| (2) కింది సమాచారాన్ని మీ మాతృభాషలోనికి అనువదించండి: (4)<br>(1) Trees are our best friends.<br>(2) They provide us with medicines, fruits, flowers etc.<br>(3) Deforestation imbalances the environment.<br>(4) It is the need of the our to plant and grow more and more trees. |

అనువాదం:

(1) చెట్లు మనకు నిజమైన స్నేహితులు.

(2) అవి మనకు మందులు, పండ్లు, పువ్వులు మొదలైన వాటిని అందిస్తాయి.

(3) చెట్లను నరికివేయడం వలన పర్యావరణంలో అసమతుల్యత కలుగుతుంది.

(4) ఎక్కువగా చెట్లు నాటి, వాటిని పెంచడం ప్రస్తుత ఆవశ్యకత.

## అంశాల ఆధారంగా కథలు

Q. 4 (ఉ) (1)

మాదిరి: కింది అంశాల ఆధారంగా కథను రాయండి: (4)

| |
|---|
| (1) కాకికి దాహం ________ కుండలో సగం నీరు ________ కాకి ఉపాయం ________ ఒక్కొక్కరాయి ________ కుండలో వేసి ________ నీరుపైకి ________ కాకి ________ దాహంతీరి ________ ఎగిరిపోయింది ________ నీతి. |

అనగనగా ఒక కాకి. ఒకనాడు దానికి చాలా దాహంవేసింది. అటు ఇటు వెతికింది. చివరకు ఒక కుండలో సగం నీరు కనిపించింది. కాకికి ఒక ఉపాయంతోచించి. చిన్నచిన్న రాళ్ళు ఏరింది. ఒక్కొక్క రాయిని కుండలో వేసింది. నీరు పైకి వచ్చింది. కాకి కడుపునిండా నీళ్ళు తాగింది. ఆనందగా ఎగిరి పోయింది.

నీతి : ఉపాయమంటే ఊళ్ళేలవచ్చును.

| |
|---|
| (2) అడవిలో ________ తాబేలు, కుందేలు ________ స్నేహంగా ________ ఒకరోజు ________ పరుగు పందెం ________ ముందు కుందేలు ________ పరుగెత్తింది ________ చెట్టు నీడన ________ విశ్రాంతి. తాబేలు ________ నిదానంగా ________ కుందేలు ________ నిద్ర నుండి లేచి ________ తాబేలు గమ్యం ________ ఓటమి ________ నీతి. |

ఒక అడవిలో తాబేలు, కుందేలు ఎంతో స్నేహంగా ఉండేవి. ఒకనాడు అవి రెండు పరుగు పందెం వేసుకున్నాయి. ముందుగా కుందేలు ఎంతో వేగంగా పరుగెత్తింది. కొంత దూరం ముందుకు వెళ్ళి వెనక్కిచూస్తే తాబేలు కనిపించలేదు. కాబట్టి కాసేపు చెట్టు నీడన విశ్రాంతి తీసుకోవాలనుకుంది. దానికి గాఢంగా నిద్ర పట్టేసింది. తాబేలు నిదానంగా నడుచుకుంటూవచ్చింది. చెట్టుకింద పడుకున్న కుందేలును చూసింది, మెల్లిగానడుచుకుంటు ముందుకుసాగింది. కొంత సేపటికి కుందేలు నిద్ర నుండి లేచి పరుగెత్తింది. అప్పటికే తాబేలు గమ్యం చేరుకుంది. పందెం గెలిచింది. కుందేలు ఓటమితో తలవంచింది.

నీతి : నిదానమే ప్రధానం

| |
|---|
| (3) రైతు ________ నాలుగు ఎద్దులు ________ జట్టుగా ఉండుట ________ అడవికి వెళ్ళుట ________ గడ్డివేయుట ________ అడవిలో పులి ________ వాటిని తినాలను కొనుట ________ అవి ఎదురుతిరుగుట ________ తరువాత ________ వాటికి తగవులు వచ్చుట ________ వేరువేరుగా మేయుట ________ పులిగమనించుట ________ సులువుగా చంపితినుట ________ నీతి. |

ఒక రైతువద్ద నాలుగు ఎద్దులు ఉండేవి. అవి ఎంతో స్నేహంగా కలిసిమెలిసి జీవించేవి. ప్రతిరోజు అడవికి వెళ్ళి గడ్డిమేసేవి. అడవిలో ఉన్న ఒకపులి వాటిని చంపి తినబోయింది. అవి అన్నీ ఒకేసారి తమకొమ్ములతో పొడుస్తూ ఎదురు తిరిగాయి. కొన్నాళ్ళకు వాటి మధ్య ఎందుకో తగవులు వచ్చాయి. అవి వేరువేరుగా మేయసాగాయి. అది గమనించిన పులి ఒక్కొక్క దాన్ని సులువుగా చంపి తినేసింది.

నీతి : ఐకమత్యమే మహాబలం

## అంశాల ఆధారంగా సంభాషణలు

Q. 4 (ఉ) (2)

మాదిరి సంభాషణలు:

(1) పర్యావరణ కాలుష్యం గురించి కింది అంశాల ఆధారంగా నీ మిత్రునితో సంభాషించుము: (4)

- పోగు బడిన చెత్తాచెదారం
- మురికి నీటి సదుపాయం లేకపోడవం
- వాహనాల నుండి వెలువడుతున్న పొగ
- తినే ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వినోద్ : రవి! నిన్న పాఠశాలకు ఎందుకు రాలేదు?

రవి : నాకు ఉబ్బసం వ్యాధి వలన ఆయాసం వచ్చింది.

వినోద్ : మరి డాక్టరు వద్దకు వెళ్ళావా?

రవి : వెళ్ళాను. మాచుట్టు ప్రక్కల పరిసరాల కాలుష్యం వలన ఈ వ్యాధి వచ్చిందని చెప్పారు.

వినోద్ : మరి మందులవి ఇచ్చారా?

రవి : మందులతో పాటు ఎందువలన వచ్చిందో చెప్పారు.

వినోద్ : ఏమని చెప్పారు.

రవి : మా ఇంటి వద్ద చెత్తకుండి నిండిపోయింది. దాని వలన దుర్గంధం వస్తుంది. అది ఒక కారణం కావచ్చని చెప్పారు.

వినోద్ : అంతేకాదు. మురికి నీరు పారుదల వలన కూడా కావచ్చు. ఆమధ్య మీ ఇంటికి వచ్చినప్పుడు చూశాను. అక్కడ ఉన్న కాలువ నిండిపోయి నీరు బయటకు పారుతున్నది.

రవి : మా ఇంటి పరిసరాల్లో ఎక్కువగా వాహనాలు తిరుగుతుంటాయి. దాని నుండే వచ్చేపొగ ఆరోగ్యానికి హానికరం అని డాక్టరు చెప్పారు.

వినోద్ : ఆహార పదార్థాల మీద సరిగా మూతలు పెట్టాలి అని మన టీచర్‌గారు చెప్పారు కదా! కాబట్టి నీవు నీ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. త్వరగా కోలుకొని బడికి వచ్చేయి.

రవి : తప్పకుండా.

(2) క్రికెట్ ఆట గురించి నీ స్నేహితునితో కింది అంశాల ఆధారంగా సంభాషించుము: (4)

- నిన్న జరిగిన క్రికెట్ ఆట
- నిరుత్సాహం కలిగించారు
- భారత జట్టు
- మూడు బంతులు వదిలేసినా
- గెలుపు భారత్ జట్టుదే
- పాఠశాలలో క్రికెట్ ఆట.

నేను : నిన్న జరిగిన క్రికెట్ ఆట చూశావా?

స్నేహితుడు : అవును. అతి ఉత్సాహకరమైన ఆటను చూశాను.

నేను : కానీ నాకు ఆట చాలా నిరుత్సాహం కలిగించింది.

స్నేహితుడు : ఎందుకు? ఇద్దరు జట్లు బాగా ఆడారు కదా!

నేను : శ్రీలంక ఆటగాళ్ళు పరుగులుచాలా నిదానంగా చేశారు. వాళ్ళు చాలా నీరసంగా, నిరుత్సాహంగా ఆడారు.

స్నేహితుడు : ఏమిటి మాట్లాడుతున్నావు? వాళ్ళు చాలా బాగా ఆడారు. నెమ్మదిగా పరుగులు చేయడం వాళ్ళ యుక్తి.

నేను : భారతీయులు ఆడిన విధానం కూడా సరిగా లేదు. మూడు బంతులను పట్టుకోవడం వదిలేశారు.

స్నేహతుడు : ఇలాంటివన్ని అప్పుడప్పుడు ఆటలలో జరుగుతూనే వుంటాయి. కాని చివరి వరకు రక్తికట్టించారు.

నేను : మన ఆటగాళ్ళు గెలిచినందుకు నీవు చాలా ఆనందపడ్డావు కదా! కాని మన పాఠశాలలో క్రికెట్ ఆట మనం ఇంకా బాగా ఆడతాము.

అభ్యాసం – 1:

మీ పాఠశాలలో జరుపుకున్న 'ఉపాధ్యాయ దినోత్సవం' గురించి మీ సోదరితో జరిపిన సంభాషణ రాయండి: (అంశాల ఆధారంగా)

- సెప్టెంబరు 5
- సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినదినం
- పాఠశాల అలంకరణ
- ప్రధానోపాధ్యాయురాలి ఉపన్యాసం
- ఉపాధ్యాయులకు విద్యార్థులచే పుష్పగుచ్ఛాలు
- ముగింపు.

## Blueprint Format: TELUGU Std. X (Composite Language) (N)

| Q. No. | Comprehension (05) | | | Knowledge (05) | | | Skills (15) | | | Application (15) | | | Total (40) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA |
| 1. (A) (అ) | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఆ) | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఇ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 |
| (B) (అ) | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఆ) | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 | – | – |
| (ఇ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 |
| 2. (A) (అ) | 01 | – | – | – | – | – | 01 | – | – | – | – | – | 02 | – | – |
| (ఆ) | – | – | – | – | – | – | – | – | – | 01 | – | – | 01 | – | – |
| (ఇ) | – | – | – | – | | – | – | – | 02 | – | – | – | – | – | 02 |
| (B) (అ) | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఆ) | – | – | – | 01 | – | – | – | – | – | – | – | – | 01 | – | – |
| (ఇ) | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 |
| 3. (అ) | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 | – |
| (ఆ) | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 | – |
| (ఇ) | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 | – |
| 4. (అ) | – | – | – | – | – | – | – | – | – | – | – | 04 | – | – | 04 |
| (ఆ) | – | – | – | – | – | – | – | – | – | – | 04 | – | – | 04 | – |
| (ఇ) | – | – | – | – | – | – | – | – | – | – | – | 04 | – | – | 04 |
| Total | 05 | – | – | 05 | – | – | 03 | 06 | 06 | 01 | 04 | 10 | 14 | 10 | 16 |

VSA- Very Short Answer; SA - Short Answer; LA - Long Answer

# తెలుగు (సంయుక్త భాష) (N)
# TELUGU (COMPOSITE LANGUAGE) (N)
# నమూనా ఉత్తర పత్రిక మరియు మార్కింగ్ స్కీమ్
# (Model Answer sheet and Marking scheme)
# 10వ తరగతి (Std. X)

**Time : 2 Hours** **Max. Marks : 40**

---

**విభాగము I : గద్యభాగము**

Q.1 (A) (అ) ఖాళీలను సరైన పదాలతో పూరించి రాయవలెను 4 x ½ = 2 మార్కులు

(1) చనువుగా (2) సమాధానం

(3) బహుమతి (4) నులక మంచం

(ఇ) ఇచ్చిన వాక్యములు ఏకాలమునకు చెందినవో గుర్తించి రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) భూతకాలము (2) భవిష్యత్కాలము

(ఉ) సభకు వచ్చిన వ్యక్తి చక్రవర్తిని ఏమని వేడుకున్నాడో విద్యార్థి సొంతమాటల్లో 6-8 వాక్యములలో రాయవలెను. 1 x 2 = 2 మార్కులు

(B) (అ) వాక్యములను సరైన కాలక్రమంలో అమర్చిరాయవలెను. 4 x ½ = 2 మార్కులు

(1) ప్రజలు భేదభావాలను మరచి కలసి మెలిసి జరుపుకొనే శుభదినాలే పండుగలు

(2) మహానుభావుల జన్మదినోత్సవాలను గూడా మనము పండుగలుగా జరుపుకొంటాము.

(3) యుగమునకు ఆదిగా జరుపుకొను పండుగ ఉగాది.

(4) ఉగాది పచ్చడిని దేవునికి నైవేద్యం పెట్టి, తరువాత తాము తింటారు.

(ఇ) ఇచ్చిన పదాలను విద్యార్థి తన సొంత వాక్యములందు ఉపయోగించి రాయవవలెను 2 x 1 = 2 మార్కులు

(ఉ) ఉగాది పండుగను ఎట్లు జరుపుకొంటారో విద్యార్థి తన సొంతమాటల్లో 6-8 వాక్యములలో రాయవలెను. 1 x 2 = 2 మార్కులు

## విభాగము II : పద్యభాగము

Q.2 (A) (అ) ఖాళీలను కుండలీకరణంలో ఇచ్చిన సరైన పదాలతో పూరించి రాయవలెను. 4 x ½ = 2 మార్కులు

(1) నిజముగు ప్రగతిని సాధిద్దాం!

(2) నిలువ నీడ వెదకికొనును!

(3) నీరు లేక జీవులన్ని నీరసించి పోకుండున.

(4) ప్రతి ప్రాణి నీరు పొంద పాట్లు ఎన్నో తాను పడును!

(ఇ) ఇచ్చిన పదములకు వచనము మార్చి రాయవలెను: 2 x ½ = 1 మార్కు

(1) జీవులు (2) ప్రాంతము

(ఉ) నీటిని ఏ విధంగా నిలువ చేసుకోవచ్చునో విద్యార్థి తన సొంతమాటల్లో 6-8 వాక్యములలో రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(B) (అ) వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయవలెను: 4 x ½ = 2 మార్కులు

(1) తప్పు (2) ఒప్పు

(3) ఒప్పు (4) తప్పు

(ఇ) 'క' వర్గముల నందలి పదములను 'చ' వర్గము నందలి సమానార్థకములతో జతపరచవలెను. 2 x ½ = 1 మార్కు

(1) అడవి (2) భూమండలము.

(ఉ) ఎడ్లను చూసిన పులికి కలిగిన అభిప్రాయాన్ని విద్యార్థి 6-8 వాక్యములలో వివరించి రాయవవెను.
అనగా 2, 3 పద్యములు భావములను రాయవలెను. 1 x 2 = 2 మార్కులు

## విభాగము III : వ్యాకరణము

Q.3 (అ) ఇచ్చిన వాక్యములలో రెండు సామాన్య/సంయుక్తములలో ఏరకమునకు చెందినవో గుర్తించి రాయవలెను.
2 x 1 = 2 మార్కులు

(1) సామాన్యవాక్యము (2) సంయుక్తవాక్యము

(3) సామాన్యవాక్యము

(ఇ) గుర్తింపబడిన ఏవేని రెండు ప్రత్యయములు ఏ విభక్తులకు చెందినవో రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) కి – షష్ఠీవిభక్తి (2) గురించి – ద్వితీయావిభక్తి

(3) తో – తృతీయావిభక్తి

(ఉ) గీతలు గీయబడిన రెండు పదములు ఏ భాషాభాగములకు చెందినవో గుర్తించి రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) అవి – సర్వనామము (2) తెల్లని – విశేషణము

(3) ధరించేవారు – క్రియ

## విభాగము IV : లేఖన నైపుణ్యాలు

Q.4 (అ) చూసిన ప్రదేశం గురించి స్నేహితురాలికి లేఖ రాయవలెను (60-80 పదములు) 1 X 4 = 4 మార్కులు

| | |
|---|---|
| చిరునామాకు | – 1 మార్కు |
| ప్రారంభ, ముగింపులకు | – 1 మార్కు |
| విషయమునకు | – 2 మార్కులు |
| మొత్తము | – 4 మార్కులు |

(ఇ) ఇచ్చిన వాక్యములను తెలుగునకు అనువదించి రాయవలెను. 4 X 1 = 4 మార్కులు

(1) అడవులు దేశానికి అమూల్యమైన సంపద.

(2) అడవులు ఆదివాసులకు ఆహారాన్ని కల్పిస్తున్నాయి.

(3) అడవి నందలి చెట్లు అనేక జంతువులకు ఆవాసాన్ని కల్పిస్తున్నాయి.

(4) అడవులు వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తున్నాయి.

(ఉ) (1) అంశాల ఆధారంగా కథను రాసి, నీతిని తెల్పవలయును (60-80 పదములు) 1 X 4 = 4 మార్కులు

| | |
|---|---|
| కథకు | – 3 మార్కులు |
| నీతికి | – 1 మార్కు |
| మొత్తము | – 4 మార్కులు |

(లేదా)

(2) అంశాల ఆధారంగా విద్యార్థి, స్నేహితునితో జరిపిన సంభాషణను రాయవలెను. (60-80 పదముల వరకు) 1 X 4 = 4 మార్కులు